**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**తేదీ : 10.11.2015**
**విజయవాడ**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
హైదరాబాదు.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయము : డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ...**

డైరెక్ట్ రిక్రూట్‌మెంటు ద్వారా నియమించబడిన విఆర్ఏలు తమకు వేతనం పెంచడంతోపాటు ఇతర కోర్కెల సాధనకు గత వారంరోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు. పార్ట్‌టైం ఉద్యోగుల పేరిట నెలకు రూ.6,000/-లు వేతనం చెల్లిస్తూ ప్రభుత్వం వారితో రోజంతా రెవెన్యూ కార్యాలయాల్లో వివిధ పనులు చేయించుకుంటోంది. 10వ తరగతి ఉత్తీర్ణులైన ఈ విఆర్ఏలతో అటెండర్, నైట్ వాచ్‌మెన్ విధుల మొదలు " మీ ఇంటికి మీ భూమి" తదితర ఆన్‌లైన్ అప్‌లోడింగ్ పనుల వరకు చేయిస్తున్నారు. 3,4ఏళ్ళ క్రితం నిర్ణయించిన రూ.6,000/-ల వేతనం ఇప్పుడు ఎంతమాత్రం చాలదు. రికార్డ్ అసిస్టెంటు ప్రారంభవేతనం తమకు గౌరవ వేతనంగా చెల్లించాలన్న వారి కోరిక న్యాయసమ్మతమైనది. వారి అర్హతలకనుగుణంగా శాశ్వత ఉద్యోగాలకు ప్రమోషన్ కల్పించడం కూడా సబబు.

డైరెక్ట్ రిక్రూట్ విఆర్ఏల సమస్యలను పరిష్కరించి వారి ఆందోళనలను విరమింపజేయుటకు రెవెన్యూ శాఖకు తగు ఆదేశాలు జారీచేయాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి